# పెన్ పవర్

ప్రజాగళానికి అక్షర రూపం

తెలుగు దిన పత్రిక

## తూర్పుగోదావరి

శనివారం | 24 ఫిబ్రవరి 2018 | పేజీలు 8


## లక్ష్మీ శిరీషకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫి' అవార్డు



కాకినాడ, పెన్‌పవర్: పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.లక్ష్మీ శిరీష సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ & పెర్ ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఆల్గోరిథమ్ ఫర్ ఇమేజ్ స్టెగనోగ్రఫీ" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొంది నది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రా నిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. బి.లక్ష్మీ శిరీష తన సిద్ధాంత వ్యాసాన్ని అనంతపురం లోని జెఎన్‌టి యూనివర్శిటీ అనంతపురం ఉపకులపతి ప్రొ.ఎస్. శ్రీనివాసకు మార్, గుంటూరు జిల్లా బాపట్లలోని బాపట్ల ఇంజనీ రింగ్ కాలేజీ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.బి.చంద్రమోహన్ గార్ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.లక్ష్మీ శిరీష విజయవాడలోని విఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగంఅసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## బిఎస్ఎన్‌మూర్తికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు



కాకినాడ, పెన్‌పవర్: పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు బి.ఎస్.ఎన్.మూర్తి సిద్ధాంత వ్యాసం "స్టడీ ఆఫ్ ద డైనమికల్ బిహేవియర్ ఆఫ్ సర్టెయిన్ నాన్ లీనియర్ బయో మ్యాథమెటికల్ మోడల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు గణిత విభాగంలో లభిం చినది. బి.ఎస్.ఎన్.మూర్తి తన సిద్ధాంత వ్యాసాన్ని హైదరాబాద్ జెఎన్‌టియుహెచ్‌లోని జెఎన్‌టియుహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గణిత విభాగం ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి డా.ఎం.ఎ.ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం బి.ఎస్.ఎన్.మూర్తి తూర్పుగోదావరి జిల్లా సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ హ్యుమానిటీస్ & బేసిక్ సైన్సెస్ (హెచ్‌బిఎస్) విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.